



సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com
T/TG/2024/1225/9690/1229




ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 24 ఎడిటర్ : పాలగోని రాజేష్ సోమవారం 17 -02-2025 పేజీలు : 8 వెల : 4-00

# ప్రభుత్వ అధికారుల వ్యవహార శైలిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

- ఒక్క త ప్పు చేయమంటే.. 3 తప్పులు చేద్దామనే అధికారులను చూస్తున్నా
- సమాజానికి ఇది మంచిది కాదు.. ఐఏఎస్ అధికారులు మంచి, చెడు చెప్పాలి
- వారి పనితీరుపై ఏమాత్రం సంతృప్తిగా లేను.. ఏసీ గదులకే పరిమితం అవుతున్నారు
- ప్రజల వద్దకు వెళ్తేనే సమస్యలు తెలుస్తాయి.. మాజీ ఐఏఎస్ పుస్తకావిష్కరణలో సీఎం



హైదరాబాద్, **సూర్యటుడే న్యూస్:** ప్రభుత్వ అధికారుల వ్యవహార శైలిపై ముఖ్యదమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అ?ధికారులు మంచీ చెడులపై సలహా చెప్పేవిధంగా ఉండాలని, రాజకీయ నేతలు ఇస్తున్న ఆదేశాల్లో తప్పొప్పులను ఎత్తి చూపాలని అన్నారు. కానీ, నేటి అధికారుల్లో ఈ వైఖరి కరువైందని, ఒక త ప్పు చేయమంటే.. మూడు తప్పులు చేద్దామనే అధికారులను చూస్తున్నానని వ్యాఖ్యానించారు. సమాజానికి ఇది మంచిది కాదన్నారు. ఆదివారం మాజీ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణనాయుడు రచించిన 'లైఫ్ ఆఫ్ ఎ కర్మయోగి' పుస్తకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత అధికారుల వ్యవహారశైలి పట్ల తాను ఏమాత్రం సంతోషంగా లేనన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఏసీ గదుల నుంచి బయటకు రావడం మానేశారని, ఏసీ అనేది జబ్బేమోననిపిస్తోందని అన్నారు. అధికారులు ప్రజల వద్దకు వెళ్లినప్పుడే ప్రజా సమస్యలు అర్థమవుతాయని, ఆఫీసుల్లో కూర్చుంటే ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రారంభమైన తన రాజకీయ పయనంలో చాలావరకు ప్రతిపక్షంలోనే ఉన్నానని, అప్పట్లో జిల్లా కలెక్టర్లు మారుమూల ప్రాంతాల్లో పర్యటించి ఆయా గ్రామాల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేవారని తెలిపారు.

ఇప్పటికీ తాను గ్రామాలకు వెళ్లినప్పుడు.. ఎప్పుడో 20 ఏళ్ల క్రితం తమ గ్రామానికి వచ్చిన కలెక్టర్ గురించి అక్కడి ప్రజలు గుర్తు చేస్తుంటారని చెప్పారు. దీనిని బట్టి నాటి అధికారులు ప్రజలతో ఎలా ఉన్నారో, ఎలాంటి ముద్ర వేసుకున్నారో నేటి అధికారులు తెలుసుకోవాలని సూచించారు. గతంలో అధికారులు.. రాజకీయ నాయకులు ఏదైనా విషయాన్ని ప్రస్తావించినప్పుడు అందులోని లోటుపాట్లను, దాని వల్ల వచ్చే నష్టాన్ని చెప్పేవారని సీఎం రేవంత్ అన్నారు. చట్టవిరుద్ధంగా వెళితే భవిష్యత్తులో తలెత్తే సమస్యను వివరించేవారని, నాయకులను అప్రమత్తం చేస్తూ.. జరగబోయే పరిణామాలను గుర్తుచేసే వారని తెలిపారు. కానీ, ఈ రోజుల్లో అలా చెప్పడం తగ్గిపోయిందన్నారు. "ఇందుకు కారణమేంటో నాకు తెలియదు. కానీ, పొలిటికల్ ఎగ్జిక్యూటివ్‌ను సంతోష పెట్టాలనో లేక తనకు తాను సంతోష పడాలనో.. రాజకీయ నాయకులు తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్నీ అమలు చేస్తున్నారని అనుకుంటున్నా" అని రేవంత్ అన్నారు.

ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ, వారి చదువు, అనుభవం వేర్వేరు కావచ్చునని, ఏమీ చదువుకోని వారికి విద్యాశాఖను కూడా ఇవ్వవచ్చని, పొలిటికల్ ఎగ్జిక్యూటివ్ జాబ్‌కు, వారి చదువుకు ఏమాత్రం సంబంధం ఉండదని పేర్కొన్నారు.

# నలుగురు నకిలీ వైద్యుల గుర్తింపు

-తుర్కయాంజాల్ ప్రాంతంలో టీజీఎంసీ బృందం తనిఖీలు

-రాజార్శి ఇన్ ఫార్మరి సెంటర్ కు డాక్టరు కు తెలియ కుండానే జిల్లా వైద్యధికారుల అనుమతి

-బ్రోకర్ ల ద్వారా నకిలీ డాక్టర్ల సెంటర్లకి అక్రమంగా అనుమతి.



తుర్కయంజాల్, **సూర్యటుడే న్యూస్**
పేద ప్రజల అవసరాలు, అమాయకత్వం, అవగాహన లోపం వాళ్లకి వరం గా మార్చుకొని కొంత మంది నకిలీ డాక్టర్లు వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలుగా నడుపుకుంటున్నారు. వివరాల లోకి వెళ్తే ఆదివారం తుర్కయాంజాల్ ప్రాంతంలో కొన్ని రోజులుగా రాజర్షి రాజార్శి ఇన్ ఫార్మరి పేరుతో చంద్ర శేఖర్ ఎంబీఏ లో హాస్పిటల్ మేనేజ్ మెంట్ చదివి డాక్టరు అవతారం ఎత్తి తన సెంటర్ కు రంగా రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో 2023 సంవత్సరం లో ఈ ఎన్ టి సర్జన్ డాక్టర్ కాత్యాయని పేరు మీద ఒక రాజార్శి ఇన్ ఫార్మరి ద్వారా అనుమతి జిల్లా వైద్య అధికారి కార్యాలయంలో పనిచేసే ఓ మధ్యవర్తి ద్వారా అనుమతి తీసుకొని ఇష్టానుసారం ఆంటీ బయోటిక్స్, స్టెరాయిడ్ ఇంజెక్షన్స్, సెలైన్ లు ఇవ్వడంతో పాటు ప్రెస్క్రిప్షన్ రాస్తున్నట్లు తనిఖీ అధికారులు గుర్తించారు. డాక్టర్ కాత్యాయని ఫోన్ నెంబర్ అడుగగా తన వద్ద లేదని, తాను ఎవరో కూడ తెలియదని చెప్పి తనకు బ్రోకర్ సర్టిఫికెట్స్ ఇచ్చి డి ఎంహెచ్వో ఆఫిస్ లో రిజిస్ట్రేషన్ చెయించాడని మాట మార్చాడు , సదరు మధ్యవర్తి పేరు కూడా గుర్తు లేదని, నెంబర్ కూడా దొరకట్లేదు అని నీళ్లు నమిలడం విశేషం. కౌన్సిల్ రిజిస్టర్ లో ఉన్న నెంబర్ ఆధారంగా డా కాత్యాయని ని ఫోన్ లో సంప్రదించిన తనిఖీ అధికారులు సదరు సెంటర్ కాని, నిర్వాహకుడు ఎవరో తెలియదని డాక్టర్ కాత్యాయని కూడ తెలియ చేశారు. అదేవిధంగా ల్యాబ్ టెక్నీషియన్ గా చదివి ఎటువంటి డాక్టరు లేకుండా, ప్రభుత్వ అనుమతి లేకుండా ఆయన్ష్ దయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వహిస్తున్న పి. మహేష్ , ఏఎన్ఎం చదివి కమ్మగూడ ప్రాంతం లో స్మార్ట్ క్యూర్ క్లినిక్ నిర్వహిస్తున్న చంద్రమ్మ / చంద్రకళ, బ్రాహ్మణ పల్లి ఎక్స్ రోడ్ లో 10 వ తరగతి చదివి వాసు మెడికల్ %డ% జనరల్ స్టోర్స్ లో అల్లోపతి వైద్యం చేస్తున్న సి హెచ్ శ్రీనివాస్ లపై ఎన్ ఎం సి 34,54 ప్రకారం కేసు లు నమోదు చేయనున్నట్లు టీజీఎంసీ అధికారులు తెలిపారు. అదేవిధంగా
రాజర్శి ఇన్ ఫార్మరిదుర్వినియోగం గురించి సర్టిఫికెట్స్ పై లి ఖిత పూర్వక సమాధాన%శీ% ఇవ్వాలని డాక్టర్ కాత్యాయని కి నోటీసు ఇవ్వనున్నట్లు టీజీఎంసీ అధికారులు వి. సురేష్, కదాలి విష్ణు తెలియ చేశారు.

# రేవంత్ ప్రభుత్వానికి మాజీ సీఎం కేసీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్





సిద్దిపేట:**సూర్యటుడే న్యూస్** తెలంగాణలో ఏ ఒక్క పథకం సరిగ్గా అమలు కావడం లేదని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆరోపించారు. ఆరుగ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వానికి కేసీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ(శుక్రవారం) జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. కోహీర్, జహీరాబాద్, ఝూరసంఘం, మొగుడాంపల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్‌డేట్.. జరగబోయేది ఇదే..

హైదరాబాద్,**సూర్యటుడే న్యూస్**
తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ ఇంకా కంటిన్యూ అవుతోంది. ఇప్పటిదాకా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులు జారీ చేసిన సర్కారు.. నూతనంగా దరఖాస్తు చేసే చాన్స్ కూడా కల్పిస్తోంది. దీంతో మీ-సేవా కేంద్రాల దగ్గర భారీగా జనం బారులు తీరుతున్నారు. గత రెండ్రోజుల నుంచి మీ-సేవా సెంటర్ల దగ్గర భారీగా రద్దీ నెలకొంటోంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా కార్డు రాకపోవడంతో వాళ్లలో చాలా మంది మీ-సేవలో తిరిగి అప్లయ్ చేసుకుంటున్నారు. ఈ తరుణంలో కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్‌డేట్ వచ్చింది. ఇప్పట్లో నూతన రేషన్ కార్డులు లేనట్లేనని తెలుస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు ఇప్పుడు చూద్దాం..

**అప్పటివరకు కొత్తవి లేనట్లే!**

ప్రస్తుతం తెలంగాణలోని పలు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ స్థానానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. అటు మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంగనర్‌లో టీచర్ ఎమ్మెల్సీకి నగారా మోగింది. ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ జరగనుంది. ఎన్నికల కారణంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది. దీంతో ఇది ముగిసేవరకు రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోనుంది. గ్యాడ్యుయేట్, ఎమ్మెల్సీ ఎలక్షన్ ముగిశాకే నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవనుందని తెలుస్తోంది.
అయితే కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియ మాత్రం కొనసాగుతుందని.. ఇది నిరంతర ప్రక్రియ అని, మీ-సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అంటున్నారు..

# ఢిల్లీలో భూకంపం... ఒక్కసారిగా కంపించిన భూమి



న్యూఢిల్లీ: సూర్యటుడే న్యూస్‌దేశ రాజధాని ఢిల్లీ లో భూకంపం సంభవించింది. సోమవారం తెల్లవారుజాము 5:36 గంటలకు కొద్ది సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు అయింది. ఢిల్లీతోపాటు నోయిడా, గురుగ్రాం ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి.దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రంకపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ ఎక్స్ వేదికగా తెలిపింది. భూకంప కేంద్రం లోతు కేవలం 5 కిలోమీటర్లు మాత్రమేనని స్పష్టం చేసింది. కొన్ని సెకన్ల పాటు మాత్రమే భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన జనం ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. మంచం నుండి కిటికీ వరకు ప్రతిదీ కదలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
సోమవారం 17 ఫిబ్రవరి 2025

# మాలిలో ఘోర ప్రమాదం


## ..42 మంది దుర్మరణం



బమాకో: పశ్చిమ ఆఫ్రికా దేశం మాలిలో శనివారం(ఫిబ్రవరి 15) ఘోర ప్రమాదం జరిగింది. తూర్పు మాలిలోని ఓ బంగారు గని కుప్ప కూలి 42మంది కార్మికులు మృతి చెందారు.
ఈ ప్రమాదంలో అనేకమంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. చైనాకు చెందిన కంపెనీ నిర్వహిస్తున్న సమాచారం.. గనిని చట్టబద్ధంగా నడుపుతున్నారా లేదా అనేదానిపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది. కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఇక్కడ ఈ తరహా ప్రమాదం ఇది రెండవది కావడం గమనార్హం. జనవరి 29న కౌలికోరో అనే ప్రాంతంలో బంగారు గని కూలడంతో చాలా మంది కార్మికులు దుర్మరణం చెందారు.

# ఏపీలో తొలి గులియన్ బారే సిండ్రోమ్ మరణం..

## గుంటూరులో చికిత్స పొందుతూ మహిళ మృతి



గుంటూరు : ఏపీలో తొలి గులియన్ బారే సిండ్రోమ్ మరణం నమోదైంది. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో మహిళ మృతి చెందింది. మతురాలు ప్రకాశం జిల్లా అలసందలపల్లి చెందిన కమలమ్మ.. రెండ్రోజుల క్రితం తీవ్రమైన జ్వరంతో కాళ్లు చచ్చుబడిపోయిన స్థితిలో కమలమ్మ గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చేరింది. ఆమెకు గులియన్ బారే సిండ్రోమ్‌గా తేల్చిన వైద్యులు వెంటిలేటపై చికిత్స అందిస్తున్నారు.
ఈ క్రమంలో పరిస్థితి విషమించడంతో ఆమె మృతి చెందినట్లు గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ రమణ యశస్వి ధ్రువీకరించారు.

# ఏపీ చేనేతకు అండగా నిలవండి



కేంద్ర చేనేత, జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ను మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో జరుగుతున్న భారత్ టెక్స్ -2025లో ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ నుద్దేశించి భారత మండపంలో ఆదివారం ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంతి సవిత ఆయనను కలిశారు.
రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర చేయూతనందించాలని ఆమె కోరారు. గడిచిన 5 ఏళ్లు నాటి పాలకుల అసమర్థత కారణంగా ఏపీలో చేనేత పరిశ్రమ నిర్వీర్యమైపోయిందన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించకపోవడంతో పాటు జగన్ ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహం లభించకపోవడంతో లక్షలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. చేసిన అప్పులు తీర్చలేక, ఉత్పత్తులు అమ్మకానికి నోచుకోక ఎందరో నేతన్నలు బలవన్మరణాలకు సైతం పాల్పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. 2024 ఎన్నికల్లో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత నుంచి చేనేత రంగానికి మంచిరోజులు ప్రారంభమయ్యాయన్నారు. కొద్ది నెలల కిందటే నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. 2014-19 మధ్య ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం అమలు పథకాలన్నింటినీ మరోసారి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వాటితో చేనేత వస్త్రాలపై జీఎస్టీ మినహాయింపునకు సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. నేతన్నలకు 365 రోజులు పని కల్పించాలన్న లక్ష్యంతో నూతన టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం అండగా ఉంటే నేతన్నలకు మరింత ఆర్థిక భరోసా కలిగించే అవకాశముంటుందని కేంద్ర మంత్రి గిరిరాజ్ దృష్టికి మంత్రి సవిత తీసుకెళ్లారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు సాయమందించాలని కోరారు. మంత్రి సవిత వినతులపై కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి తదితరులు పాల్గొన్నారు.

# ‘భూమిపైనే అత్యంత తెలివైన ఎఐ.. గ్రోక్ 3’

## లాంచ్ ఎప్పుడంటే ? : మస్క్ కీలక ప్రకటన

ప్రపంచంలో ఉన్న టెక్ దిగ్గజాలన్నీ ఎఐ టెక్నాలజీ డెవలప్‌మెంట్ లో పోటీపడుతున్న వేళ %౯% బిలియనీర్ ఎలాన్ మస్క్ మరోసారి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కీలక ప్రకటన చేసి ప్రపంచ దఅష్టిని ఆకర్షించారు. మస్క్ నేతఅత్వంలోని కఅత్రిమ మేధ సంస్థ ‘ఎక్స్ఏఐ’ అత్యంత అధునాతనమైన గ్రోక్ 3 సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. భూమిపైన అత్యంత తెలివైన ఎఐ సాధనంగా దీన్ని మస్క్ అభివర్ణించారు. భారత కాలమానం ప్రకారం %౯% మంగళవారం ఉదయం 9 గంటల 30 నిముషాలకు ఈ కొత్త మోడల్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే గ్రోక్ చాట్‌బాట్ సేవలు విస్తఅతంగా ప్రాచుర్యం పొందాయి. చాట్‌జీపీటీకి పోటీగా మార్కెట్లోకి వచ్చిన గ్రోక్, మెరుగైన ఫీచర్లతో వినియోగదారులను ఆకట్టుకుంది. తాజాగా ‘ఎక్స్’ వేదికగా గ్రోక్ 3 విడుదల కానున్నట్లు మస్క్ ప్రకటించారు. అయితే.. దీని సామర్థ్యాలకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం వెల్లడించలేదు. టెక్ నిపుణుల అభిప్రాయానుసారం%౯% ఈ కొత్త మోడల్ టెక్స్ట్-టు-వీడియో వంటి అధునాతన ఫీచర్లను కలిగి ఉండే అవకాశముంది. ఈ అప్‌గ్రేడ్‌తో, గ్రోక్ 3 ఓపెన్ఏఐ తీసుకొచ్చిన జీపీటీ-4, గూగుల్ జెమిని వంటి ఏఐ మోడళ్లకు ప్రధాన పోటీదారుగా నిలవనుంది. ప్రస్తుతం కఅత్రిమ మేధ విభాగంలో పోటీ తీవ్రంగా పెరిగింది.




ఓవైపు ఓపెన్ఏఐ తన చాట్‌జీపీటీ మోడళ్లను నిరంతరం అభివఅద్ధి చేస్తుండగా, గూగుల్ జెమినీని మరింత మెరుగుపరుస్తోంది. మెటా తన %ూఋహీూ% సిరీస్‌ను విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో, ఎలాన్ మస్క్ గ్రోక్ 3ను ప్రవేశపెట్టడం టెక్ ప్రపంచంలో కీలక పరిణామంగా నిలిచింది.

# చికెన్ షాపులు నిల్ ..

## మటన్ షాపులు ఫుల్ ..!






అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేగడంతో మాంసాహారప్రియులు చికెన్ దుకాణాల వైపు చూడటమే మానేశారు. దీంతో చేపలు, రొయ్యలు, మటన్ కి డిమాండ్ పెరిగింది. ఇప్పటివరకు రూ.800 వరకు ఉన్న కిలో మటన్ ఏకంగా వెయ్యి రూపాయలు ధర పలుకుతుంది. చికెన్ తినడం మానేసిన ప్రజలు%౯% ఈరోజు ఆదివారం కావడంతో మటన్ షాప్ల వద్ద క్యూ కట్టారు. సాధారణంగా ఆదివారం లేదా సెలవు దినాల్లోనే ఎక్కువగా అమ్ముడయ్యే మటన్ %౯% ప్రస్తుతం రోజువారీ లెక్కచొప్పున భారీగా అమ్ముడవుతోంది. ప్రజలు భద్రత కోసం ఈ ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం వల్ల మార్కెట్‌లో అసమతుల్యత ఏర్పడింది.

### ధరలను ఆసరాగా చేసుకున్న వ్యాపారులు

మటన్‌కి ఉన్న భారీ డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని వ్యాపారులు ధరలను గణనీయంగా పెంచేశారు. సాధారణంగా కిలో రూ.800 వరకు ఉండే మటన్ ధర ప్రస్తుతం రూ.1000 నుంచి రూ.1100 వరకు పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో అయితే మరింత ఎక్కువగా కూడా విక్రయిస్తున్నారు. ఒక్కసారిగా పెరిగిన ధరలతో సామాన్యులకు అందకుండా మటన్ ధర కొండెక్కింది. ప్రజల అవసరాన్ని లాభదోపికగా మార్చుకుంటున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రభుత్వ జోక్యం అవసరం..

మటన్, చేపల ధరలు ఇలా పెరగడం వల్ల సామాన్య ప్రజలకు ఇది ఆర్థిక భారం అవుతోంది. మార్కెట్‌లో ధరలను నియంత్రించడానికి అధికారులు జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది. వ్యాపారులు కావాలని అధిక ధరలకు విక్రయిస్తే, ఆ చర్యలపై కఠినంగా వ్యవహరించాలని వినియోగదారుల సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రజలు బర్డ్ ఫ్లూ భయంతో చికెన్ తినడం తగ్గించినా, మటన్ ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### ప్రజలకు అవగాహన అవసరం

%ఇప్పుడు ప్రజలు బర్డ్ ఫ్లూ గురించి మరింత అవగాహన పెంచుకోవాలి. వైద్యులు సూచించిన విధంగా, సరైన ఉష్ణోగ్రత వద్ద ఉడికించినా చికెన్ భద్రంగా తినవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రజలు ఇప్పటికీ జంకుతూ ఉండటంతో మటన్, చేపల వంటి ఆహార పదార్థాలకు డిమాండ్ పెరిగింది. దీనివల్ల వ్యాపారులు రేట్లను పెంచుతున్నారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలంటే, ప్రభుత్వ నిర్బంధ చర్యలతో పాటు, ప్రజలు కూడా సరైన అవగాహన పెంచుకోవాలి.

# ప్రావిన్స్‌లో వేర్వేరు ప్రమాదాలు

## 16మంది మృతి



పాకిస్థాన్ : పాకిస్థాన్‌లోని సింథ్ ప్రావిన్స్‌లో రోడ్లు నెత్తురోడాయి. రెండు వేర్వేరు చోట్ల ప్రమాదాలు జరిగి 16మంది మృతి చెందారు. మరో 45 మందికి గాయాలైనట్లు పోలీసులు వెల్లడించారు. సింథ్ ప్రావిన్స్‌లోని ఖైర్పూర్ సమీపంలోని రాణిపుర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 11మంది మృతి చెందగా.. 35 మందికి గాయాలయ్యాయి.
బురేవాలా నుంచి వస్తున్న బస్సు జాతీయ రహదారిపై రిక్షాను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. షహీద్ బెనజీరాబాద్ జిల్లాలోని ఖాజీ అహ్మద్ పట్టణం సమీపంలో మరో ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళుతున్న వ్యాన్.. ముందుగా గాడిద బండిని ఢీకొట్టి ఆ తర్వాత ఎదురుగా వస్తున్న ట్రయిలర్‌ను ఢకొట్టడంతో ఐదుగురు మృతి చెందగా.. 10మంది గాయపడ్డారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. గాయపడినవారిని వెంటనే సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

# సీపీఐ రామకృష్ణ వ్యాఖ్యలపై జనసైనికులు ఆగ్రహం





ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక పర్యటన చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని ప్రముఖ ఆలయాలను సందర్శించారు. ఈ నేపథ్యంలో సీపీఐ నేత రామకృష్ణసంచలన వ్యాఖ్యలు చేశారు. పరిపాలన వదిలేసి గుళ్లు, గోపురాలు అంటూ తిరుగుతున్న పవన్ కల్యాణ్‌కు దేవదాయ శాఖ ఇస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. ప్రశ్నించడానికి పార్టీ పెట్టానని తరుచూ చెప్పే ఆయన కాషాయ దుస్తులు వేసుకుని గుళ్లు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. డిప్యూటీ సీఎంగా కీలక పదవిలో ఉండి పాలన చేయకుండా లడ్డూలో కల్తీ పేరుతో మౌన దీక్ష చేస్తా అనడం సబబు కాదన్నారు. ప్రశ్నించడం, పాలించడం మానేసి ఆలయాల చుట్టూ తిరిగే పవన్ కల్యాణ్‌కు డిప్యూటీ సీఎం పదవి అవసరమా? అని ఆయన ప్రశ్నించారు. కాగా రామకృష్ణ వ్యాఖ్యలపై జనసైనికులు మండిపడుతున్నారు.


సూర్య
తెలుగు దిన పత్రిక
సోమవారం 17
ఫిబ్రవరి 2025

## వివిధ వివాహాలు, శుభకార్యాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్











షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 16): షాద్ నగర్ పట్టణంలో, భాస్కర్ గార్డెన్, ఆజి పల్లి రోడ్డు, కేఎన్ఆర్ గార్డెన్, ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ షాద్ నగర్, ఎస్వీ రెడ్డి ఫంక్షన్ హాల్ పెద్ద షాపూర్, మహేంద్ర హెూటల్ హైదరాబాద్, ఎస్వీ నాయక్ గార్డెన్ మైసిగండి లో జరిగిన వివిధ వివాహ మహెూత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ ,
మరియు గ్రంథాలయ కమిటీ అడ్వైజర్, జర్నలిస్ట్ అల్వాల దర్శన్ గౌడ్ డైరెక్టర్ అనిల్ కుమార్ యాదవ్, వారితోపాటు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమృత్ 2.0 పథకం పనులకు శంకుస్థాపన



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 16): షాద్ నగర్ పట్టణంలో నేడు సోమవారం అమృత్ 2.0 పథకం కింద సుమారు 28 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయుటకు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ విచ్చేయుచున్నారు. కావున రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కేశంపేట్ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున హాజరయ్యి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయగలరని
భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల అధ్యక్షురాలురోల్ల రాధిక గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి తట్టేపల్లి నరసింహ, ఓ ప్రకటనలో తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



చండూర్ ఫిబ్రవరి 16 (సూర్య టుడే):చండూర్ మున్సిపాలిటీ అంగడిపేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెళ్ళాలా ఈశ్వరప్ప ఉమా ల కుమారుడు సాయి కుమార్ మనస్వి ల వివాహ వేడుకలో పాల్గొన్న ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాస్, చండూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, చండూర్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అనంత చంద్ర శేఖర్ గౌడ్, అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు గండూరి జనార్ధన్, ఇరిగి వెంకటేష్, అందిర్కా రాజశేఖర్, ఇరిగి సుధాకర్, తదితరులు పాల్గొని వధువరులను ఆశీర్వదించారు.

## హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ 56వ ఉర్సు ఉత్సవాలకు ప్రముఖులకు ఆహ్వాన పత్రిక

**దర్గా ముత్తవల్లి మహమ్మద్ చాంద్ పాష, చైర్మన్ కె.వి రమేష్ రాజు.**






చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 16
చింతపల్లి మండల పరిధిలోని పీకే మల్లెపల్లి గ్రామంలో ఈనెల 21 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ 56వ ఉరుసు ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని దర్గా ముత్తవల్లి మొహమ్మద్ చాంద్ పాషా, దర్గా చైర్మన్ కె.వి.రమేష్ రాజు పేర్కొన్నారు. గత 55 సంవత్సరాల క్రితం ఈ గ్రామ పరిధిలో స్వర్గీయ హజరత్ మహమ్మద్ లతీఫ్ సాహెబ్ ఈ దర్గాను నెలకొల్పారని ఆనాటి నుండి నేటి వరకు ప్రతి ఏటా ఉరుసు ఉత్సవ కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహింపబడుతున్నాయన్నారు. ప్రతి ఏటా జరిపే ఉరుసు ఉత్సవ కార్యక్రమం లో భాగంగా ఈ సంవత్సరం కూడా వర్షం ఉత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవ్వేత్తంగా నిర్వహించేందుకు దర్గా వద్ద సర్వం సన్నద్ధం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ మూడు రోజులు జరిగే ఉరుసు ఉత్సవ కార్యక్రమాలకు జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి, ఆంధ్ర ప్రాంతం నుండి వేలాది మంది భక్తులు హాజరు కానున్నారని వారు పేర్కొన్నారు. ఈ ఉత్సవ కార్యక్రమాలకు విచ్చేసే భక్తుల కోసం దర్గా సమీపంలో అన్ని వసతులు సమకూరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు జిల్లా రాజకీయ ప్రముఖులు మంత్రులు ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులకు వారి స్వగృహాలకు వెళ్లి ఆహ్వాన పత్రిక అందించామని దర్గా కమిటీ పాలకవర్గం తెలిపారు. ఈ ఉరుసు ఉత్సవ కార్యక్రమానికి గంధం ఒంటెపై ఊరేగింపుగా విద్యుత్ దీప కాంతుల నడుమ మేళతాళాలతో ఊరేగింపుగా దర్గాకు గంధం చేర్చడం జరుగుతుందని, ఈ సన్నివేశం కనుల విందుగా ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా మక్కా మహేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం మతసామరస్యానికి ప్రతీకగా ఈ రెండు ఉత్సవాలు ఒకేసారి నిర్వహించడం అపురూపమైన దృశ్యాలని ఈ ఉరుసు- మక్కా మహేశ్వర కళ్యాణ మహెూత్సవానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి తమ మొక్కలు చెల్లించుకుని స్వామి వార్ల కృపకు పాత్రులు కాగలరని అన్నారు. ఈ మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమాన్ని దర్గా కమిటీ నిర్వాహకులు,కమిటీ సభ్యులు పాల్గొని ఉత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయడం జరుగుతుందని దర్గా ముత్తావల్లి మహమ్మద్ చాంద్ పాష, దర్గా చైర్మన్ కె.వి రమేష్ గారు తెలిపారు.

## నేటి నుండి 28 వ తేది వరకు కులగణన కార్యక్రమం






తుర్కయంజాల్ , సూర్య టుడే :ప్రభుత్వం గతంలో చేపట్టినఇంటిం టికులగ ణనదకార్యక్రమంలో వివిధ కారణా లవలన సర్వేవివరాలునమోదు చేసుకోలేక పోయిన కుటుంబాలకు అవకాశం కల్పించవలెనన్న సంక ల్పంతో ప్రభుత్వం ఈ నెల 16 నుండి 28 తేది వరకు మూడు పద్దతుల ద్వారా నమోదు చేసుకోవడం అవకాశం కల్పిస్తున్నట్లు తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి,ఒక ప్రకటనలో తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 040- 21111111 ద్వారాకులగణన చేప ట్టినట్లు అభ్యర్థించారు. తమ వివరాలను రాగన్న గూడ వార్డు కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు విచ్చేసి అక్కడ లభించే దరఖాస్తుల తమ వివరాలు నమోదు చేసుకుని తిరిగి అక్కడే సమర్పించాలని తెలిపారు.మేనేజర్ శ్రీధర్ రెడ్డి, శానిటేషన్ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,పుర సిబ్బంది రాజు, శివ కుమార్,తదితరులు ఉన్నారు.

## 15 వ వార్డు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదలు.



తుర్కయంజాల్,సూర్య టుడే : మొదటిసారిగా ఏర్పడిన తుర్కయంజాల్ మున్సిపల్ పట్టణంలోని 15వ వార్డు కౌన్సిలర్ గా వేముల స్వాతి అమరేందర్ రెడ్డి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అంజనాపూరి కాలనీ, గోల్డెన్ స్ట్రీట్ కాలనీ వాసులు సన్మానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 5వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా మొట్ట మొదటి సారిగా తనను గెలిపించిన వార్డు ప్రజలకు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు.మున్సిపల్ వార్డు కౌన్సిలర్ గా తన గెలుపు కృషి చేసిన వార్డు ప్రజలకు తను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని మాజీ కౌన్సిలర్ స్వాతి అమరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,చంద్రశేఖర్, నర్సింహా,వాసు,తిరుపతయ్య,సంతోష్ కుమార్,మహేందర్ గౌడ్,రాజారత్నం,కార్తీక్ ప్రభు,శివ నాయక్,శంకర్,వెంకటేష్ కుమార్,సంతోష్,మోహన్ చారి,నారాయణ రావు,కార్తీక్,షేక్ సాధిక్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.....

## దశదినకర్మకు పలువురు నేతలు హాజరు

గుర్రం చెన్న కేశవరెడ్డి, శ్రీధర్ రెడ్డి



యాచారం సూర్య న్యూస్ ఫిబ్రవరి 16):. యాచారం మండల పరిధిలో మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన ఓ బి సి జిల్లా అధికార ప్రతినిధి నక్క శ్రీనివాస్ యాదవ్, తండ్రి నక్క బాలయ్య వారం రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఆదివారం ఆయన దిశా దినకర్మకు గుర్రం చెన్నకేశవరెడ్డి, మాజీ సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు గుండాలు, బిచ్చ నాయక్, సిపిఎం నాయకులు సిహెచ్ సత్యం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
సోమవారం 17 ఫిబ్రవరి 2025

# టాప్ హీరోయిన్ మ్యారేజ్ కి రెడీ?



బాలీవుడ్ లో హీరోయిన్లు తమకు నచ్చిన తోడును పెళ్లి చేసుకుని, కెరీర్ ను కంటిన్యూ చేసే ట్రెండ్ ను ఫాలో అవుతున్నారు. లేటెస్ట్ గా ఈ ట్రెండ్ క్లబ్ లో చేరేందుకు టాప్ హీరోయిన్ కృతి సనన్ రెడీ అయిందని ఇండస్ట్రీలో హాట్ హాట్ డిస్కషన్స్ సాగుతున్నాయి. బాయ్ ఫ్రెండ్ కబీర్ బాహియాతో కృతి సెటిల్ అయ్యేందుకు రెడీ అయ్యారని, అందుకే ఇద్దరూ తెగ ఓపన్ గా తిరిగేస్తున్నారని బాలీవుడ్ కోడై కూస్తోంది.ఇక అఫిషియల్ అనౌన్మెంటే బిజినెస్ మ్యాన్ కబీర్ తో కలిసి కృతి లంచ్ డేట్స్, డిన్నర్ డేట్స్, పార్టీలు, వర్ల్డ్ టూర్లు కొడుతున్న అప్డేట్స్ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో షేర్ చేసుకుంటూ తన రిలేషన్షిప్ స్టేటస్ పై కృతి ఓపన్ అవుతున్నారు. వీళ్ల పెళ్లి అరేంజ్మెంట్స్ పూర్తయ్యాయని, ఇక రేపో మాపో అఫిషియల్ అనౌన్స్మెంట్ చేస్తారంటూ రూమర్లు షికార్లు చేస్తున్న వేళ వీరిద్దరూ జంటగా ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో కనిపించారు. కబీర్ పేరెంట్స్ దగ్గరికి కృతి వెళ్తోందనే వార్త లీక్ కావటంతో ఇక కృతి పెళ్లి వార్త ఏ క్షణమైనా వినిపించవచ్చని తెలుస్తోంది.

నేనొక్కడినే, ఆదిపురుష్ వంటి సినిమాలతో తెలుగు వారిని ఎంటర్టైన్ చేసిన కృతి సనన్ మనవాళ్లకు కూడా ఫేవరెట్ అయ్యారు.

# రెండోసారి తల్లి కాబోతున్న ఇలియానా




హీరోయిన్ ఇలియానా రెండోసారి తల్లికాబోతున్నారు. ఇలియానా–మైకోల్ డోలన్ కు తొలి సంతానమైన బాబు కోఆ అప్డేట్స్ ఎప్పటికప్పుడు ఇలియానా పోస్ట్ చేస్తుంటారు. కాగా తాను మళ్లీ ప్రెగ్నెంట్ అన్న విషయాన్ని చెప్పీ చెప్పకుండా వెరైటీగా తన సోషల్ మీడియా హ్యాండ్లింగ్స్ లో ఇలియానా అనౌన్స్ చేయటం విశేషం. అర్ధరాత్రి నోరూరి ఏమోమో తినాలనిపిస్తోందంటూ ఫోటో పెట్టారు.

ప్రస్తుతానికి చేతిలో ఏ హిందీ, తెలుగు సినిమాలు లేక ఖాళీగా ఉన్న ఇలియానా పర్సనల్ లైఫ్ ఎంజాయ్ చేస్తూ, ఆ హైలైట్స్ ను షేర్ చేస్తున్నారు. ఒకప్పుడు టాలీవుడ్ లో ఫుల్ బిజీగా ఉండి, బాలీవుడ్ పై క్రేజ్ తో వెళ్లి అక్కడ అనుకున్నట్టు కెరీర్ సెట్ కాక మళ్లీ టాలీవుడ్ లో ఆఫర్స్ ఆ స్థాయిలో సంపాదించుకోలేకపోయిన ఇలియానా ఒకటి అరా సినిమాలతో అప్పుడప్పుడూ తెరపైన కనిపిస్తున్నారు.

# డాకు మహారాజ్' ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్




నటసింహం బాలకృష్ణనటించిన 'డాకు మహారాజ్'సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. సినిమాలో బాలయ్య డైలాగ్స్, యాక్షన్ సీక్వెన్స్, థమన్ బీజీఎం గూస్ బంప్స్ తెప్పించాయి. సరికొత్త అవతారంలో బాలయ్య కనిపించడంతో ప్రేక్షకులు ఈ చిత్రానికి బ్రహ్మరథం పట్టారు. రూ.170కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి బాలయ్య కెరీర్‌లో అత్యధిక కలెక్షన్స్ వసూలు చేసిన చిత్రంగా నిలిచింది. ఈ చిత్రంతో వరుసగా నాలుగు రూ.100కోట్ల మూవీలు రాబట్టిన సీనియర్ హీరోగా బాలయ్య రికార్డు సృష్టించారు. అంతకుముందు అఖండ, వీరసింహా రెడ్డి, భగవంత్ కేసరి సినిమాలు రూ.100 కోట్లకు పైగా వసూళ్లు చేశాయి.

థియేటర్స్‌లో ప్రేక్షకులను మెప్పించిన 'డాకు మహారాజ్' సినిమా ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఫిబ్రవరి 21 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు నెట్ ఫ్లిక్స్ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఇక బాలయ్య సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం 'అఖండ 2' సినిమాతో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత గోపిచంద్ మలినేని దర్శకత్వంలో నటించేందుకు రెడీ అయ్యారు.




# తొలి జీతం రూ. 1500..



కత్రినా నాకు భార్యగా లభించడం నిజంగా నా అదృష్టం. తను నా జీవితంలోకి వచ్చాక అంతా మారిపోయింది. ఆమె నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. నేను ఎంత కూల్‌గా ఉంటానో, తను అంత టెన్షన్ పార్టీ. తొలి జీతం రూ. 1500.. మురిసిపోయిన క్షణాలు ఇప్పటికీ గుర్తే 'తౌబా తౌబా' అంటూ తన స్టెప్పులతో సోషల్ మీడియాను షేక్ చేసిన విక్కీ కౌశల్.. ఈసారి 'ఛావా' సినిమా కోసం ఛత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంభాజీ మహారాజ్‌గా మెప్పించేందుకు యుద్ధభూమిలోకి దిగాడు. ఈ సందర్భంగా ఆయన చెబుతున్న కొన్ని ఆసక్తికర ముచ్చట్లివి...

**ప్రొడక్షన్ బాయ్‌గా మొదలై...**

మా నాన్న వాళ్లది పంజాబ్‌లోని ఓ పల్లెటూరు. ఉద్యోగాల కోసం నాన్న ఎన్నో ప్రయత్నాలు చేశారు. కానీ ఎక్కడా దొరకలేదు. విసిగిపోయి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నారు. విషయం తెలుసుకున్న తాతయ్య మందలించి నాన్నను ముంబయికి పంపించారు. బతకడానికి నాన్న స్వీపర్‌గా పనిచేశారు. క్రమక్రమంగా బాలీవుడ్‌లో స్టంట్ కో–ఆర్డినేటర్ అయ్యారు. నాన్న వల్ల నాకు సినిమాలపై ఇష్టం ఏర్పడింది. మొదట్లో ప్రొడక్షన్ బాయ్‌గా పనిచేశా. నా తొలి జీతం రూ. 1500. ఆరోజు రాత్రి బాంద్రా స్టేషన్‌లో కూర్చుని, నా పేరు మీద రాసున్న చెక్‌ను చూస్తూ మురిసిపోయిన క్షణాలు ఇప్పటికీ గుర్తే.నేనే 'సారీ' చెప్తా...

కత్రినా నాకు భార్యగా లభించడం నిజంగా నా అదృష్టం. తను నా జీవితంలోకి వచ్చాక అంతా మారిపోయింది. ఆమె నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. నేను ఎంత కూల్‌గా ఉంటానో, తను అంత టెన్షన్ పార్టీ. మా మధ్య చిన్న చిన్న గొడవలైతే నేనే మొదట 'సారీ' చెప్తాను. నా ఫోన్ వాల్‌పేపర్‌గా తన చిన్నప్పటి ఫొటోనే ఉంటుంది.

అడిగి మరీ ఆ పాత్ర చేశా...'డంకీ'లో చిన్న రోల్ చేయడం వెనుక ఓ కారణం ఉంది. మా నాన్న ఆ సినిమాకు యాక్షన్ డైరెక్టర్ కావడంతో ఆయన ఒక రోజు సెట్‌లో సుఖీ (డంకీలో నా పాత్ర పేరు) పాత్రను ఎవరు పోషిస్తున్నారని దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణీని అడిగారట. 'అది సినిమాలో చాలా ముఖ్యమైన పాత్ర. విక్కీ లాంటి వ్యక్తి అయితే బాగుంటుంది. కానీ చిన్న పాత్ర కావడం వల్ల తనని అడగలేక పోతున్నా' అన్నారట.